సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మోతీనగర్: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిన్నరలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షలాది మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందించారని తెలిపారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌కు చెందిన చంద్రమౌళికి సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డితో కలిసి ఆయన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, ఆది నారాయణ, సతీష్‌రెడ్డి, బొంత రవి తదితరులు పాల్గొన్నారు.

101 కూరగాయలతో అలంకరణ

మోతీనగర్: ఆషాఢ మాసం చివరి శుక్రవారం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌లోని కనకదుర్గ, నాగమ్మ, పోచమ్మ దేవాలయం అమ్మవారికి 101 కూరగాయలతో శాకాంబరి దేవిగా అలంకరించారు. అనంతరం మహిళలు ఏకరూప దుస్తులు ధరించి లలితా పారాయణం చదివారం. 20న అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



బాలానగర్: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు రంగంపేట్ శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, మహేందర్ రెడ్డి, దిట్టకవి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట నుంచి జీడికల్ వరకు బస్సు ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును జగద్గిరిగుట్ట నుంచి ఆలేరు, బహద్దూర్ పేట, మంతపురి, దిలావర్‌పూర్, ఇక్కుర్తి, శర్బనాపురం, మటూర్, అమ్మనబోల్, గోలనుకొండ మీదుగా జీడికల్ వరకు బస్సును నడపనున్నట్లు డిపో మేనేజర్ హరి తెలిపారు. శుక్రవారం బస్ సర్వీస్‌ను ప్రారంభించారు.

భారీ వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు, రహదారులు
- ఇబ్బందులు పడ్డ వాహనదారులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రహదారులు చిన్నపాటి కుంటను తలపించాయి. వాహనదారులు, పాదచారులు రహదారుల వెంట వెళ్లాలంటే ఇబ్బందులు పడ్డారు. వర్షంతో రోడ్లు చిత్తడిగా మారాయి. అంతర్గత రోడ్ల బురదమయం కావడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. మల్లికార్జున నగర్, శాంతినికేతన్ కాలనీ, సెయింట్ అండ్రూస్ స్కూల్, అంజయ్యనగర్, హస్మత్‌పేట, హెచ్‌ఎఎల్ పార్కు కాలనీ, సమతానగర్, బృందావన్ కాలనీ, సిండికేట్ బ్యాంక్ కాలనీలు, హరి జన బస్తీ, కోయ బస్తీ, ముస్లిం బస్తీ తదితర ప్రాంతాల రోడ్లు నిట మునిగాయి.



సమతానగర్‌లో జలమయమైన రోడ్డు



నీట మునిగిన విఠల్ ఎన్‌క్లేవ్ రహదారి

పాఠశాలలో అదనపు గదులు నిర్మిస్తాం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషీగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ మంది ఉండటంతో గదులు సరిపోక ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, కొత్తగా రెండు గదులు నిర్మించేందుకు సాంక్షనైందన్నారు. అక్కడ రాయి ఉండటంతో రాయిని తొలగించి భూమిని చదును చేసి రూమ్‌ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, గోపాల్, సిద్ధయ్య, రవి, లింగం, ఎస్ఆర్‌పీ నాయక్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



చెత్తా చెదారాన్ని తొలగింపజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

మోతీనగర్: డివిజన్‌లోని ఆయా కాలనీల అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఇండోర్ షటిల్‌కోర్టు అభివృద్ధి కోసం రూ.30 లక్షల వ్యయంతో బోర్‌వెల్, ఆఫీస్ గది, డ్రెస్ చేజింగ్ గది నిర్మాణం, ఇండోర్ షటిల్ కోర్టు పై కప్పు లీకేజీకి మరమ్మతు పనులు, అదే విధంగా గాయత్రి నగర్ 60 అడుగుల రోడ్డులో రూ.36 లక్షల వ్యయంతో సెంటర్ మీడియన్ పనులను శుక్రవారం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, వేముల కృష్ణారావు, లక్ష్మణ్ గుప్తా, కాశీనాథ్ చారి, సంజీవరెడ్డి, జితేంద్ర, సూరిబాబు, రమణ, శ్రీనివాస్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, భిక్షపతి, ప్రేమ్, విష్ణు, వెంకటేశ్వర్లు, టీవీఎస్‌రాజు, రాములు, విఠలయ్య, జహీద్ షరీఫ్ బాబా, బొల్లు శ్రీనివాసరావు, బ్రహ్మ, శివ, దానియల్, బాబి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మూసాపేట: కూకట్‌పల్లిలోని రామయ్య నగర్ కమాన్ వద్ద ఓ మృత దేహం లభించింది. పోలీసుల వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి రామయ్య నగర్‌లోని రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియరాలేదని, ఎవరికైనా తెలిస్తే కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని తెలిపారు.

భవనంపై నుంచి పడి వ్యక్తి ..

మూసాపేట: నిర్మాణంలో ఉన్న ఓ భవనంపై పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువరాజు పటేల్ (22) ఐడీఎల్ చెరువు సమీపంలోని హానర్ హోమ్స్ భవన నిర్మాణ సంస్థలో టవర్ బూమ్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఓ బ్లాక్‌లోని 23వ అంతస్తులో పని చేస్తుండగా టవర్ బూమ్‌ను హైట్ పెంచాలని సూపర్‌వైజర్ చెప్పాడు. రిమోట్ చేసే పనిని మ్యాన్‌వల్‌గా చేయటం ప్రమాదకరమని చెప్పినా వినలేదు. దీతో పని చేసే క్రమంలో ప్యానల్ బోర్డు కుంగి 23వ అంతస్తు నుంచి 17వ అంతస్తు లిఫ్ట్ గుంతలో పడిపోయాడు. ఇనుప రాడ్లు గుచ్చుకుని గాయాలయ్యాయి. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి బాబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలనీ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పీఏసీ చైర్మన్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జలవాయు విహార్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆంజనేయ రాజు, సెక్రటరీ పీవీరావు, ట్రెజరర్ రామరాజు, కమిటీ మెంబర్లు వెంకటేశం, కాలనీ వాసులు కృష్ణం రాజు, రామకృష్ణ రాజు, ప్రభాకర్, కిరణ్‌కుమార్, రాజు, గోపి చంద్ తదితరులు పాల్గొన్నారు.



కమిటీని సన్మానిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

ప్రసవానికి పుట్టింటికి వెళ్లొచ్చే సరికి ఇల్లు అమ్మిన భర్త



తాళం వేసి ఉన్న ఇంటి ముందు పాప, తల్లిదండ్రులతో నిఖిత

మూసాపేట: భార్య పుట్టింటికి వెళ్లి ప్రసవానంతరం పాపతో తిరిగి ఇంటికి వచ్చిన ఆ ఇల్లాలికి దిమ్మతిరిగినంత పనైంది. ఆ ఇంట్లో వేరే వారు ఉండటం, ఆ ఇల్లు తమదే అనటంతో ఏమి చేయాలో పాలుపోలేదు. స్థానికుల, బాధితురాలి వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం కొమ్మాల గ్రామానికి చెందిన శ్రవణ్ (32) చెన్నారావు పేటకు చెందిన నిఖిత (30)తో 2020లో వివాహం జరిగింది. ఆమె ఐటీ ఉద్యోగస్తురాలు. అతడు చార్టెడ్ అకౌంటెంట్ దగ్గర అసిస్టెంట్‌గా పనిచేస్తు కూకట్‌పల్లిలోని శాంతినగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లోని ఫ్లాట్‌లో నివాసం ఉంటున్నారు. ఏప్రిల్ 2024న ఆమె డెలివరీ కోసం పుట్టింటికి వెళ్లింది. ఆగస్టులో పాపకు జన్మనిచ్చింది. ఇప్పటికి పాపకు 11 నెలలు. వివాహమైన 3 సంవత్సరాల తరువాత గొడవలు జరిగాయని, డబ్బుల కోసం శ్రవణ్ వేధించేవాడని తెలిపారు. గొడవలు జరుగుతుండటంతో కాపురానికి భార్యను తీసుకురాలేదు. పలుమార్లు పెద్ద మనుషుల మధ్య పంచాయితీ కూడా పెట్టారు. కాపురానికి తీసుకెళ్తానని ఎంతకీ రాకపోవటంతో భార్య నిఖిత పాపను తీసుకుని తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌కు వచ్చింది. శాంతినగర్‌లో ఉన్న తన ఇంట్లోకి వెళ్లగా ఆ ఇంటిలో వేరే వాళ్లు ఉన్నారు. వారిని ప్రశ్నించగా ఈ ఇల్లును వేరే వారు కొన్నారని, మేము కిరాయికి ఉన్నామని చెప్పటంతో నిఖిత అక్కడే బైఠాయించింది. ఇల్లు కొనుగోలు సమయంలో తన పుట్టింటి వారు సహాయం చేశారని, లోన్‌లో తనకు వచ్చిన జీతం నుంచి కూడా ప్రతి నెలా ఇన్‌స్టాల్‌మెంట్ కింద చెల్లించానని ఆమె వాపోయింది. భర్తను, ఇల్లు కొన్న వారిని సంప్రదించగా వారి నుంచి ఎటువంటి స్పందన రాకపోవటంతో కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. భార్యా భర్తల పంచాయితీకి వచ్చిన ఓ పెద్ద మనిషే ఇళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ కాలనీలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు తమ నాయకులను ఎన్నిక చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం వేణుగోపాల్, ఎస్ఐ మనేమియా, హెడ్ కానిస్టేబుల్ మంచూరల్ హాజరయ్యారు. నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఏఓ రోహిత్ కుమార్ పాల్గొన్నారు.

భక్తుల నిరసన

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ కేపీహెచ్‌బీ కాలనీ మూడవ రోడ్డులో ఉన్న వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని అమ్మకానికి పెట్టాలని హౌసింగ్ బోర్డు అధికారులు భావించారు. ఆలయ ప్రాంగణంలో లోపల ఉన్న ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం హౌసింగ్ బోర్డు అధికారులు శుక్రవారం రావటంతో స్థానికంగా ఉన్న భక్తులు, బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకున్నారు. గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.